రిపోర్టర్లు కావలెను
పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి రిపోర్టర్లు కావలెను.
అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం
మరిన్ని వివరాలకు సంప్రదించగలరు
8125972476
క్విక్ టుడే

quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY దినపత్రిక



EDITOR : GILLALA BUCHI REDDY. 8125972476 | మల్కాజిగిరి | సంపుటి : 2 | సంచిక 189 | సోమవారం 17 మార్చి 2025 | వెల : 3 రూ/.. | పేజీలు - 8




# హైదరాబాద్‌తో సమానంగా వరంగల్ అభివృద్ధి

## శివునిపల్లి 'ప్రజాపాలన – ప్రగతి బాట సభ'లో సీఎం రేవంత్ రెడ్డి

**స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన**

**రూ.102.1 కోట్లతో మహిళాశక్తి పథకం ద్వారా మహిళలకు 7 బస్సులు అందజేత**

**వరంగల్, మార్చి 16 (క్విక్ టుడే న్యూస్):**
హైదరాబాద్‌తో సమంగా వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఓరుగల్లు గొప్ప చైతన్యం కలిగిన ప్రాంతమని, తెలంగాణ ఉద్యమంలో ఉమ్మడి జిల్లా ప్రజలు, కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులు ఎంతో కీలకమైన పాత్ర పోషించారని గుర్తుచేశారు. వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేయడంలో భాగంగా ఔటర్ రింగ్ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఇతర అభివృద్ధి పనుల కోసం రూ. 6500 కోట్లు మంజూరు చేశామని చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం వరంగల్‌కు విమానాశ్రయం తెచ్చామని, కాజీపేట డివిజన్ ఏర్పాటుకు కృషి చేస్తానని చెప్పారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యమంత్రి శివునిపల్లి కేంద్రం నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. రూ.102.1 కోట్లతో మహిళాశక్తి పథకం ద్వారా స్వయం సహాయక సంఘాలకు మంజూరు చేసిన 7 ఆర్టీసీ బస్సులను ముఖ్యమంత్రి గారు లబ్ధిదారులకు అందజేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన 48,717 మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు రుణాలపై వడ్డీ రాయితీగా 92 కోట్ల 74 లక్షల చెక్కును అందజేశారు. జనగామ జిల్లాలోని 1289 స్వయం సహాయక సంఘాలకు 100.93 కోట్ల రూపాయల చెక్కును ముఖ్యమంత్రి గారు అందజేశారు. ఈ సందర్భంగా "ప్రజాపాలన – ప్రగతి బాట సభ"లో ముఖ్యమంత్రి గారు ప్రసంగించారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో రూ. 630.27 కోట్లతో ప్రారంభించిన అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి ప్రారంభించారు. రూ.200 కోట్లతో జాఫర్‌గఢ్ మండలంలోని

మిగతా 2లో



### పాక్‌తో శాంతికి యత్నించినప్పుడల్లా

# నమ్మక ద్రోహమే

**పాకిస్తాన్ ప్రజలు శాంతి కోసం ఎదురు చూస్తున్నారేమో!**

**ఉగ్రవాదం వల్ల పాక్‌లో చనిపోతున్న అమాయక పిల్లలు**

**ట్రంప్‌నకు 'అమెరికా ఫస్ట్', నాకు 'ఇండియా ఫస్ట్'**

**ఆర్ఎస్ఎస్‌లో జీవన విధానం, విలువలు నేర్చుకున్నా**

**ఏఐ శాస్త్రవేత్త లెక్స్ ఫ్రిడ్‌మన్‌తో పాడ్ కాస్ట్‌లో ప్రధాని మోదీ**



**న్యూఢిల్లీ, మార్చి16:**
పాకిస్తాన్‌తో శాంతి చర్చల కోసం భారత్ గౌరవపూర్వకంగా ప్రయత్నాలు చేసిన ప్రతిసారీ ద్రోహం, విద్వేషమే ప్రతిఫలంగా లభించాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. ద్వైపాక్షిక సంబంధాల బలోపేతం దిశగా ఇరుదేశాలు కొత్త అధ్యాయాన్ని మొదలు పెట్టాలనే గొప్ప సంకల్పంతో 2014లో ప్రధానిగా ప్రమాణం చేసే వేళ నాటి పాక్ ప్రధాని నవాజ్ షరీఫ్‌ను ఆహ్వానించానని ఆయన గుర్తు చేసుకున్నారు. కనీసం ఇప్పటికైనా శాంతి మార్గాన్ని పాక్ ఎంచుకుంటుందని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. అమెరికాకు

మిగతా 2లో



# ఇక భూమి మీదకు సునీతా విలియమ్స్


## క్రూ-10 మిషన్ సక్సెస్‌తో మార్గం సుగమం

**వాషింగ్టన్, మార్చి 16:**
అంతరిక్షకేంద్రంలో చిక్కుకుపోయిన భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్ భూమి మీదకు వచ్చేందుకు మార్గం సుగమమైంది. నాసా–స్పేస్ ఎక్స్‌లు చేపట్టిన క్రూ–10 మిషన్ ఐఎస్ఎస్ తో విజయవంతంగా అనుసంధానమైంది. ఆదివారం ఉదయం 9:40 గంటలకు ఈ ప్రక్రియ జరిగినట్లు నాసా వెల్లడించింది. ఇందుకు సంబంధించిన వీడియోను కూడా పంచుకుంది. నాసా–స్పేస్ ఎక్స్‌లు చేపట్టిన క్రూ–10 మిషన్‌లో భాగంగా నలుగురు వ్యోమగాములతో కూడిన ఫాల్కన్ 9 రాకెట్ నిగింలోకి దూసుకెళ్లింది. భారత కాలమానం ప్రకారం శనివారం ఉదయం 4.33 గంటలకు అమెరికాలోని కెన్నడీ స్పేస్ సెంటర్ నుంచి ఫాల్కన్ 9 రాకెట్ డ్రాగన్ క్యాప్సుల్‌ను విజయవంతంగా అంతరిక్షంలోకి తీసుకెళ్లింది. ఈ ప్రయోగంద్వారా నలుగురు వ్యోమగాములు మెక్‌క్లెయిన్, నికోల్ అయర్స్, టకుయా ఒనిషి, కిరిల్ పెస్కోవ్ అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి (ISS) వెళ్లారు. ఈ నలుగురు వ్యోమగాములు

మిగతా 2లో

తరువాయి పేజీ..

# హైదరాబాద్‌తో సమానంగా వరంగల్ అభివృద్ధి





కోనాయాచలం గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, రూ.5.5 కోట్లతో ఘన్‌పూర్‌లో డిగ్రీ కాలేజీ, రూ.45. 5 కోట్లతో 100 పడకల ఆస్పత్రి, రూ.26 కోట్లతో ఇంటిగ్రేటెడ్ డివిజనల్ లెవల్ ఆఫీస్ కాంప్లెక్స్, రూ.148.76 కోట్లతో దేవాదుల రెండో దశ, ఆర్ ఎస్ ఘన్‌పూర్ ప్రధాన కాలువ లైనింగ్ పనులు, 512 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, పలు రహదారుల విస్తరణ, సబ్ స్టేషన్ల ఏర్పాటు వంటి అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కొండా సురేఖ, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ కడియం కావ్య గారు, ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు జిల్లా ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### పాక్‌తో శాంతికి యత్నించినప్పుడల్లా

# నమ్మక ద్రోహమే

చెందిన ప్రఖ్యాత యూట్యూబర్, ఏఐ శాస్త్రవేత్త లెక్స్ ఫ్రిడ్‌మన్‌తో పాడ్ కాస్ట్‌లో భారత ప్రధాని మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. మూడు గంటల నిడివి కలిగిన ఈ సుదీర్ఘ పాడ్‌కాస్ట్ వీడియోను ఆదివారం ఫ్రిడ్‌మన్ విడుదల చేశారు. "బహుశా పాకిస్తాన్ ప్రజలు కూడా శాంతి కోసం ఎదురు చూస్తుండొచ్చు. వాళ్లు కూడా అశాంతితో, ఉగ్రవాద చర్యలతో అలసిపోయి ఉంటారు. ఉగ్రవాదం వల్ల పాక్‌లో అమాయక పిల్లలు చనిపోతున్నారు. ఎంతోమంది ప్రజల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి" అని మోదీ పేర్కొన్నారు. "సార్క్ సదస్సుకు ఆతిథ్యం ఇచ్చిన సందర్భంలో అన్ని దేశాలతో పాటు పాక్‌ను కూడా మేం సాదరంగా ఆహ్వానించాం. నాటి భారత రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ చాలా హుందాగా ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు. మా ఆహ్వానంతో ఆనాడు సార్క్ సదస్సుకు నవాజ్ షరీఫ్ హాజరయ్యారు. భారత్ విదేశాంగ విధానంలో మేం స్పష్టతను తీసుకొచ్చాం. మునుపెన్నడూ ఇలాంటి ప్రయత్నాలను ఎవరూ చేయలేదు. శాంతి, సౌభ్రాతృత్వాలకే మేం పెద్దపీట వేశాం. అయినా పాక్ వైపు నుంచి ఆశించిన ఫలితం మాకు రాలేదు" అని మోదీ చెప్పారు. విమర్శ అనేది ప్రజాస్వామ్యానికి ఆత్మవంటిదని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. తాను విమర్శలను స్వాగతిస్తానని, అవి మరింత పదునుగా ఉండాలన్నారు. అమెరికాకు చెందిన కృత్రిమ మేధ పరిశోధకుడు లెక్స్‌ఫ్రిడ్‌మ్యాన్ పాడ్‌కాస్ట్‌లో ప్రధాని మోదీ అనేక అంశాలపై మాట్లాడారు. భారత్, చైనాలు ఆరోగ్యకరమైన పోటీతత్వంతో ముందుకెళ్లాలని కోరకుంటున్నామని ప్రధాని మోదీ అన్నారు. పోటీతత్వం చెడు కాదని, అది ఎన్నడూ సంఘర్షణకు దారి తీయకూడదని అయన అభిప్రాయపడ్డారు. ప్రపంచ శ్రేయస్సు కోసం ఇరు దేశాల సహకారం ఎంతో అవసరమని మోదీ ఉద్ఘాటించారు. "రెండోసారి అమెరికా అధ్యక్షుడు అయినప్పటి నుంచి డొనాల్డ్ ట్రంప్ అత్యంత అప్రమత్తతతో నిర్ణయాలు తీసుకుంటున్నారు. అమెరికా ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చే దిశగా ఆయన అడుగులు వేస్తున్నారు. గతేడాది ఎన్నికల ప్రచారంలో ఉండగా హత్యాయత్నం జరిగినా, ట్రంప్ ఆత్మస్థైర్యం ఏమాత్రం చెక్కు చెదరలేదు. ఆయన అంకితభావం అలాంటిది. ఇటీవలే అమెరికా పర్యటనకు వెళ్లినప్పుడు నేను ట్రంప్ ప్రభుత్వంలోని టీమ్‌ను కలిశాను. వైస్ ప్రెసిడెంట్ జేడీ వాన్స్, అమెరికా నేషనల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ తులసీ గబార్డ్, ఎలాన్ మస్క్, వివేక్ రామస్వామిలతో భేటీ అయ్యాను. ట్రంప్ విజన్‌ను సాకారం చేయడంలో ఆ టీమ్ విజయవంతం అవుతుందని నేను భావిస్తున్నా" అని భారత ప్రధాని మోదీ చెప్పారు. హత్యాయత్నం జరిగిన తర్వాత కూడా అమెరికా కోసమే ట్రంప్ పనిచేస్తున్నారు. ఆయనకు దేశమంటే అంత ప్రేమ. నేను కూడా ఇండియా ఫస్ట్ నినాదాన్ని నమ్ముతాను" అని భారత ప్రధాని చెప్పుకొచ్చారు. 'నేను జీవన విధానం, జీవన విలువల గురించి ఆర్ఎస్ఎస్‌లో నేర్చుకున్నాను. పరమార్థంతో కూడిన జీవితాన్ని పొందాను. ఆర్ఎస్ఎస్ సమావేశాలకు చిన్నపిల్లాడిలా హాజరవడం అంటే నాకెంతో ఇష్టం. దేశానికి ఏదో ఒక విధంగా ఉపయోగపడాలని నాకు సంఘ్ నేర్పింది' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

### ఇక భూమి మీదకు

# సునీతా విలియమ్స్

సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ స్థానంలో పనిచేయనున్నారు. కాగా, సునీతా విలియమ్స్, బచ్ విల్మోర్ దాదాపు తొమ్మిది నెలలుగా ఐఎస్ఎస్‌లోనే ఉంటున్న విషయం తెలిసిందే. వారిని భూమిపైకి తీసుకొచ్చేందుకు నాసా–స్పేస్ ఎక్స్‌లు సంయుక్తంగా క్రూ–10 మిషన్‌ను చేపట్టాయి. ఇందులో భాగంగా ఫాల్కన్–9 రాకెట్‌ను మూడురోజుల క్రితం ప్రయోగించాలనుకున్నప్పటికీ.. గ్రౌండ్ సపోర్ట్ క్లాంప్ ఆర్మ్‌లో సాంకేతిక సమస్య తలెత్తడంతో చివరి నిమిషయంలో రద్దు చేశారు. ఇక శనివారం రాకెట్‌ను విజయవంతంగా ప్రయోగించారు. టెస్ట్ మిషన్ కోసం బోయింగ్‌కు చెందిన స్టార్‌లైనర్ అంతరిక్ష నౌకలో విలియమ్స్, విల్‌మోర్ 2024, జూన్ 5న అంతరిక్షంలోకి వెళ్లారు. ఎనిమిది రోజుల తర్వాత వారు భూమి మీదకు తిరిగి రావాల్సి ఉంది. అయితే స్టార్‌లైనర్ స్పేస్ క్రాఫ్ట్.. ఐఎస్ఎస్‌ను చేరుకోగానే సమస్యలు తలెత్తాయి. అందులోని ప్రొపల్షన్ సిస్టమ్‌లో లీకులు ఏర్పడటం, థ్రస్టర్స్ మూసుకుపోవడంతోపాటు హీలియం కూడా అయిపోయింది. ఈ నేపథ్యంలో వ్యోమగాములను ఈ నౌకలో తిరిగి భూమిపైకి తీసుకురావడం సురక్షితం కాదని ఆగస్టు నెలాఖరు నాటికి నాసా ఒక నిర్ణయానికి వచ్చింది. దీంతో వ్యోమగాములు లేకుండా బోయింగ్ స్టార్ లైనర్ 2024, సెప్టెంబర్ 7న క్షేమంగా భూమికి తిరిగి వచ్చింది. అప్పటి నుంచి సునీత, విల్‌మోర్ అంతరిక్ష కేంద్రంలోనే ఉండిపోయారు.

# విద్యార్థులు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలి

**పబ్లిక్ పరీక్షలకు ప్రణాళికాబద్ధంగా సన్నద్ధం కావాలి**

**న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ సేవలు అభినందనీయం**

**సోషల్ సర్వీస్ ఆర్గనైజర్, హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్**

**లిటిల్ ఫ్లవర్ స్కూల్ లో పరీక్షా ప్యాడ్లు, పెన్నులు పంపిణీ**




**మిర్యాలగూడ, మార్చి 16 (క్విక్ టుడే న్యూస్):**
విద్యార్థులు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లో తమ స్థైర్యాన్ని కోల్పోవద్దని ప్రఖ్యాత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్, హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్ కోరారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ లో న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ వ్యవస్థాపకులు కంబాల శివలీల, ఫౌండేషన్ సభ్యులు ఏర్పుల మహేశ్వర రావు, గజల స్వరూపా రాణి, ఆర్ఎంపీ దాసోజు కృష్ణమా చారి, బాల మాధవి ఆర్థిక సాయంతో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు, పెన్నులు పంపిణీ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ జయరాజ్ తో కలిసి నిర్వహించారు. అనంతరం హమీద్ షేక్ మాట్లాడారు. పబ్లిక్ పరీక్షలు అసన్నమవుతున్న నేపథ్యంలో విద్యార్థులంతా ప్రణాళికాబద్ధంగా పరీక్షలకు హాజరయ్యేందుకు సన్నద్ధం కావాలని కోరారు. విద్యార్థులంతా మానసిక ఒత్తిడి నుంచి దూరంగా ఉండాలని, ప్రణాళికాబద్ధంగా పాఠ్యాంశాలను చదువుకోవాలని సూచించారు. నిరంతర ప్రక్రియగా తరగతిలో నేర్చుకున్న అంశాలపై పునశ్చరణ చేపట్టాలని కోరారు. సంబంధిత విషయానికి, సంబంధించిన ఉపాధ్యాయుల మార్గదర్శనం తీసుకొని పబ్లిక్ పరీక్షల్లో అద్భుత ఫలితాలను సాధించాలని ఆకాంక్షించారు. శ్రమ నీ ఆయుధమైతే విజయం నీ బానిస అవుతుందని మహాత్మా గాంధీ చెప్పిన సూక్తిని ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని హమీద్ షేక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ సభ్యురాలు సీహెచ్ లక్ష్మీబాయి, లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ పాఠశాల అధ్యాపక బృందం, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



**శివలీల కార్యక్రమాలు భేష్**



నల్లగొండ జిల్లాలో కనగల్లు మండలంలోని కనగల్లు గ్రామానికి చెందిన రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టీషియనర్ (ఆర్ఎంపీ) న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు కంబాల శివలీల కార్యక్రమాలు భేష్ అని ప్రఖ్యాత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్, హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్ అభివర్ణించారు. ఆమె నిర్వర్తిస్తున్న అనేక సేవా కార్యక్రమాలు ప్రముఖుల మన్ననలను పొందుతున్నాయని అన్నారు. న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ ద్వారా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో సేవలు విస్తరించేందుకు ప్రత్యేక కార్యాచరణకు రూపకల్పన చేయనున్నట్టు తెలిపారు. సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం ఈసీ మెంబర్ గా వ్యవహరిస్తున్న కంబాల శివలీల కోవిడ్ లాంటి విపత్కర పరిస్థితుల్లో అనేక కుటుంబాలకు బియ్యం, నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. రక్తదానం శిబిరాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. నల్లగొండ జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు, పెన్నులు పంపిణీ చేశారు. ఎముకలు కొరికే చలి కాలంలో దుప్పట్లు పంపిణీ, బాటసారుల దాహార్తిని తీర్చేందుకు మండుటెండల్లో మజ్జిగ పంపిణీ వంటి కార్యక్రమాలను నిర్వర్తిస్తున్నారు. ఆమె సేవా కార్యక్రమాలను గుర్తించిన పలు సంస్థలు ఆమెను గద్దర్ అవార్డు, సుభాష్ చంద్రబోస్, అనంత వైద్య రత్న, విశ్వశాంతి పురస్కారం (స్వర్ణ పతకం), అబ్దుల్ కలాం, సర్దార్ వల్లభభాయ్ పటేల్, పుడమి రత్న, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, సామాజిక సేవా రత్న, మదర్ థెరిస్సా అవార్డు గ్రహీత, ఉత్తమ మహిళ, ఆదర్శ మహిళా, స్త్రీ శక్తి, సరోజినీ నాయుడు, సావిత్రి బాయ్ పూలే వంటి 100కు పైగా పురస్కారాలతో సత్కరించాయని అన్నారు. కంబాల శివలీలను మహిళా మణులు ఆదర్శంగా తీసుకోవాలని హమీద్ షేక్ ఆకాంక్షించారు.

## సిద్ధార్థలో ఘనంగా ఫేర్ వెల్ డే



**పాలకుర్తి, మార్చి 17(క్విక్ టుడే న్యూస్):**
మండల కేంద్రంలోని సిద్ధార్థ విద్యాలయంలో ఆదివారం ఫేర్ వెల్ డే ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పదో తరగతి విద్యార్థులు తమ అనుభవాలను టీచర్లు, తోటి విద్యార్థులతో పంచుకున్నారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ నర్సయ్య, పాఠశాల ప్రిన్సిపాల్ జక్కుల రవీందర్ మాట్లాడుతూ.. కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని విద్యార్థులకు సూచించారు. క్రమశిక్షణ, అంకిత భావంతో చదివి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. కార్యక్రమంలో టీచర్లు దామోదర్, సతీష్, విజయ్, మహేష్, బీవీఎస్, సుధాకర్, దేవేందర్, శ్రావణి, సంధ్య, అనూష తదితరులు పాల్గొన్నారు.

### పద్మశాలి చేనేత సంక్షేమ సంఘం

## నూతన అధ్యక్షుడిగా మోతె విక్రమ్



**తొర్రూరు మార్చి 16(క్విక్ టుడే న్యూస్):**
పట్టణ కేంద్రం లోని పద్మశాలి బజారులో ఆదివారం తొర్రూరు పద్మశాలి చేనేత సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడిగా పట్టణ కేంద్రానికి చెందిన రేగొండ వెంకటేశ్వర్లు, అధ్యక్షుడిగా మోతె విక్రమ్, ప్రధాన కార్యదర్శి పెండెం వెంకన్న, కోశాధికారిగా మోతె శ్రీనివాస్ లను ఆ సంఘం పెద్దలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన సంఘ పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సంఘం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. పద్మశాలి కులస్తులకు ప్రభుత్వం నుండి రావలసిన అన్ని సంక్షేమ పథకాలు అందజేసే విధంగా కృషి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో పెండెమ్ రమేష్, పెండెం పెద్ద ఉప్పలయ్య, జంజిరాల నాగరాజు, జిల్ల అశోక్ , సదాశివుడు, పెండెం చిన్న ఉప్పలయ్య, కొండబత్తుల శ్రీనివాస్, జంజిరాల శ్రీనివాస్, తాటి జగదీష్, చంద రాజు, వెలిగేటి నాగేందర్, మోతె సురేష్, తాటి నాగరాజు, మోతె లక్ష్మణ్, మార్గం ఉపేందర్, మోతె సోమన్న, జంజిరాల ఉపేందర్, రేగొండ రామకృష్ణ, పాము వెంకట సోములు, బత్తుల జనార్ధన్, కొండబత్తుల ఈశ్వర్, చందా సోమనాథం, రేగొండ రవి, ఉపేందర్, వెలిగేటి సత్యం, పంపాన మహేష్, తుమ్మ కుమార్, దుస్స వెంకటయ్య, జంజిరాల ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

### ఎన్యూమరేటర్లకు సర్వే

# పారితోషికం అందించాలి

**ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు కొరివి సుధాకర చారి**



**తొర్రూరు, మార్చి 16(క్విక్ టుడే న్యూస్):**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేకు సంబంధించిన పారితోషకాన్ని వెంటనే విడుదల చేయాలని ఎస్ టీయూ జిల్లా అధ్యక్షుడు కొరివి సుధాకర చారి కోరారు. ఆదివారం డివిజన్ కేంద్రంలో ఆయన మాట్లాడారు...సర్వే పూర్తయి సుమారు ఐదునెలలు గడుస్తున్నా నేటికీ పారితోషికం అందించకపోవడం సరికాదని తెలిపారు. చిరు ఉద్యోగులు పారితోషికం అందిస్తారనే ఆశతో సమగ్ర కుటుంబ సర్వేను విజయవంతంగా చేపట్టారని తెలిపారు. పారితోషికం నిధులు వెంటనే విడుదల చేయాలని ఎన్యూమరేటర్లు, డాటా ఆపరేటర్లు కోరుతున్నారని తెలిపారు. గత ఏడాది నవంబర్ 9 నుంచి 24వ తేదీ వరకు ప్రభుత్వం సర్వే నిర్వహించిందని, జిల్లా వ్యాప్తంగా 1,884 ఎన్యూమరేటర్లు, 186 మంది సూపర్వైజర్లు, 2,45,953 కుటుంబాలను సర్వే చేశారని తెలిపారు. సర్వే నిర్వహించిన ఎన్యూమరేటర్లకు రూ.10 వేలు, సూపర్‌వైజర్లకు రూ.12 వేలు, వెబ్‌సైట్‌లో కుటుంబ వివరాలు నమోదు చేసిన డాటా ఎంట్రీ ఆపరేటర్లకు ఒక్కో ఫాం నమోదు చేసినందుకు సుమారు రూ.25 చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.గత ఐదు నెలల నుంచి పారితోషికం కోసం సిబ్బంది ఎదురుచూస్తున్నారని, సదరు పారితోషికం రిలీజ్ చేయకపోతే మార్చి 31 తో వెనక్కి వెళ్లే ప్రమాదం ఉంటుందని తెలిపారు.ఎన్యుమరేటర్లకు పారితోషికం వెంటనే చెల్లించాలని కోరారు.

### పుట్టల సైదులు

## పార్థివదేహానికి ఘన నివాళులు

**సంతాపం తెలిపిన బీఆర్ఎస్ పార్టీ**

**యువ నాయకులు నల్లమోతు సిద్ధార్థ**



**వేములపల్లి, మార్చి 16 (క్విక్ టుడే న్యూస్):**
వేములపల్లి గ్రామానికి చెందిన పుట్టల సైదులు వయస్సు 63 సంవత్సరాలు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ నిన్న రాత్రి పరమపదించారు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు నల్లమోతు సిద్ధార్థ వారి స్వగృహానికి చేరుకొని, పుట్టల సైదులు పార్థివ దేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళులు అర్పించి, సైదులు మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసి, కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. అనంతరం తక్షణ ఆర్థిక సహాయం కింద 25వేల రూపాయలు పుట్టల సైదులు కుమారుడు పుట్టల సందీప్ కు నల్లమోతు సిద్ధార్థ అందించారు. వారి వెంట నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, చిర్ర మల్లయ్య యాదవ్, దైద జాన్సన్, పుట్టల పౌల్, ఉగ్గే మునిశ్వర్, మాలి శంకర్ రెడ్డి, అనిరెడ్డి శేఖర్ రెడ్డి, గుర్రం శ్రీనివాస్ రెడ్డి, అంజి, షాబుద్దీన్, నర్సింహా, పుట్టల సైదులు, జడ మట్టయ్య, పగడాల రవి, యాసీన్, వినోద్, సాయి, చందు, శ్రీను, బొంగర్ల వినోద్ తదితరులు ఉన్నారు.

RNI NO : TELTEL/2023/86487

క్విక్ టుడే QUICK TODAY

సోమవారం 17 మార్చి 2025

quicktodaynews.com



# రైస్ మిల్లర్లు సిండికేట్

## తోటి స్నేహితుల ఆపన్నహస్తం

### మాధవి కుటుంబానికి ఆర్థిక సహాయం



**శివ్వంపేట మార్చి 16 (క్విక్ టు డే న్యూస్):**
మెదక్ జిల్లా, శివ్వంపేట మండలం గోమారం జిల్లా పరిషత్ హైస్కూల్ 2005-06 బ్యాచ్‌కు చెందిన మాధవి భర్త పరుశురాం ఇటీవల మృతి చెందారు. ఈ ఘటనతో విషాదంలో మునిగిన ఆమె కుటుంబానికి తోటి స్నేహితులు ఆర్థిక సహాయం అందజేశారు. చెన్నాపూర్‌కు చెందిన మాధవి, నాగులాపల్లి గ్రామానికి చెందిన పరుశురామ్‌తో వివాహం అయింది. భర్త మరణంతో తీవ్ర విషాదంలో ఉన్న ఆమె కుటుంబాన్ని పరామర్శించిన మాధవి సహచర స్నేహితులు ₹43,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, నారాయణ రెడ్డి, ఆంజనేయులు, రాజు గౌడ్, రేణుక, సరిత, పద్మ, నాగరాణి, కృష్ణవేణి, రీతూ, స్వప్న తదితరులు పాల్గొని మాధవి కుటుంబానికి మద్దతు తెలిపారు.

## కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మలు దహనం



**శివ్వంపేట మార్చి 16 (క్విక్ టు డే న్యూస్):**
మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. అసెంబ్లీ స్పీకర్ గడం ప్రసాద్ కుమార్‌పై మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఇచ్చిన పిలుపు మేరకు స్థానిక కాంగ్రెస్ నేతలు ఆందోళన చేపట్టారు. ఈ క్రమంలో, శివ్వంపేటలో కాంగ్రెస్ కార్యకర్తలు కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మలతో శవయాత్ర నిర్వహించి, అనంతరం తూప్రాన్ – నర్సాపూర్ ప్రధాన రహదారిపై వాటిని దహనం చేశారు
ఈ నిరసన కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉప్పల్ ఇందిరానగర్ బస్తీ దవఖానాలో అకస్మిక తనిఖీలు



**ఉప్పల్, మార్చ్ 16 (క్విక్ టుడే న్యూస్):**
మేడ్చల్ మల్కాజ్గిరి బస్తీ దావఖానా ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ న్యూ ఇంద్ర నగర్ ఉప్పల్లో నీ బస్తీ దావాఖానాకి డిఎమ్ ఎక్స్ హెచ్ ఓ ఎల్బీనగర్ జోనల్ డాక్టర్ చంద్రశేఖర్, (పి.ఓ.ఎన్. యు.హెచ్) ఎం. డాక్టర్ గీత ,(ఎం.పి.హెచ్.ఏ) వెంకట్ రావు, ఆదివారం రోజున పరిశీలించారు. వెరిఫైడ్ ఆల్ రిజిస్టర్స్ ఎన్డ్ రికార్డ్స్ ఎక్యుమెంట్స్, అవుట్ పేటీఎం సర్వీసెస్, ల్యాబ్ సర్వీసెస్, పనితీరును గమనించారు. ముఖ్యమైన సూచనలు ఎం ఓ డాక్టర్ శరత్,కి ఇచ్చారు.

## ఆకట్టుకున్న వెన్న అక్కాచెల్లెళ్ల ప్రదర్శన




**విశాఖ ఉమ్మడి జిల్లా, మార్చి 16 (క్విక్ టుడే న్యూస్) :**
అక్కాచెల్లెళ్ల శాస్త్రీయ నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. ఆదివారం హైదరాబాద్ రవీంద్రభారతిలో భారత్ ఆర్ట్స్ అకాడమీ వారు ఉగాది పురస్కారాలు,అంతర్జాతీయ మహిళా దినోత్సవ పురస్కారాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రం 8వ వార్డు కుసుమవారి గూడెంకు చెందిన వెన్న వినితచంద్రశేఖర్ రెడ్డిల కుమార్తెలు జాహ్నవిరెడ్డి,మేఘనారెడ్డి లు చేసిన స్వాగత శాస్త్రీయ నృత్యం ఆకట్టుకోవడంతో హాజరైన ప్రముఖుల చేతుల మీదుగా పూలమాలతో, శాలవులతో ఘనంగా సన్మానించారని వారి తల్లిదండ్రులు తెలిపారు. చిన్నారులకు అరుదైన అవకాశం రావడంతో బంధుమిత్రులు వారిని అభినందించారు.

## నష్టపోతున్న రైతులు

### వరి ధాన్యం రూ.2800 లకు కొనుగోలు చేయాలి

### మాజీ వైస్ ఎంపీపీ పాదూరు గోవర్ధన



**వేములపల్లి, మార్చి 16 (క్విక్ టుడే న్యూస్):**
రైతు కష్టపడి పండించిన వరి ధాన్యాన్నికి రూ. 2800 లకు తగ్గకుండా కొనుగోలు చేయాలని వేములపల్లి మాజీ వైస్ ఎంపీపీ పాదూరు గోవర్ధన డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక వేములపల్లి మండల పరిధిలోని పంట పొలాల వద్ద రైతుల వరి ధాన్యాన్ని సీపీఎం నాయకులతో కలిసి పరిశీలించిన అనంతరం వారు మాట్లాడుతూ గత సంవత్సరం యాసంగి సీజన్ లో భాగంగా మార్చి మొదటి వారంలో 2800 రూపాయల ధరకు ధాన్యం కొనుగోలు చేశారని గుర్తుచేశారు. ప్రస్తుతం యాసంగి సీజన్ కోతలు మొదలవుతున్న తరుణంలో రైస్ మిల్లర్లు సిండికేట్ గా ఏర్పడి ధాన్యాన్ని 2300, 2400 రూపాయలకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారన్నారు. రైతులు గత సంవత్సరం కంటే ఈ సారి వరి పొలాలు సరిగ్గా లేక అధిక పెట్టుబడులు పెట్టి ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు, గిట్టుబాటు ధర లేకపోవడం వలన రైతులు ఆర్థికంగా నష్టపోయి అప్పులు పాలు అవుతున్న పరిస్థితి ఉందన్నారు. కావున వరి ధాన్యాన్ని 2800 రూపాయలకు తగ్గకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. వారి వెంట సీపీఎం పార్టీ మండల కార్యదర్శి పాదూరు శశిధర్ రెడ్డి, నాయకులు పతాని శ్రీను, ప్రణీత్ రెడ్డి, సైదులు, అయితగాని విష్ణు, రెమడాల భిక్షం, రైతులు వెంకన్న, యల్లయ్య, అంజయ్య, సైదులు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి రూ.20 వేల ఆర్థిక సహాయం అందజేత



**తొర్రూరు, మార్చి 16(క్విక్ టుడే న్యూస్):**
తల్లి,తండ్రిని కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తొర్రూరు మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ ను కాంగ్రెస్ పార్టీ మండల మహిళ నాయకురాలు మాలోతు సునీత రాజేందర్ దంపతులు అండగా నిలిచారు. మండలంలోని హరిపిరాల గ్రామంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సంతోష్ తండ్రి సుంచు రాములు ఇటీవల మృతిచెందగా ఆదివారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. సంతోష్ కు రూ. 20 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సునీత రాజేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి సంతోష్ కుటుంబం చేసిన త్యాగం ఎంతో గొప్పదన్నారు.కుమారుని పార్టీకి అంకితం చేయడంలో తండ్రి రాములు పాత్ర ఎంతో ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం సేవలందిస్తున్న సంతోష్ కుటుంబానికి ప్రజలు అండగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వెలికట్ట కాంగ్రెస్ పార్టీ గ్రామ ఇంచార్జి జలకం శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ దీకొండ యాకన్న, గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు కనుకుంట్ల కుమార్,బిసి సెల్ అధ్యక్షుడు కొమ్ము శ్రీను, ఎస్సీ సెల్ అధ్యక్షుడు సంజీవ, బోజ్యా తండా గ్రామ అధ్యక్షుడు మాలోత్ శంకర్, నాయకులు బంధు వెంకన్న, మాలోత్ రవీందర్,కొమ్ము యాకన్న,మాలోత్ బాబురావు, జాటోత్ రామ్ లాల్, జాటోత్ శ్రీను, బానోత్ రామచంద్రు, నేతావత్ రాములు, బానోత్ తేజ నాయక్, మాలోత్ యాకు నాయక్,మాలోత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సజ్జల నరసింహారెడ్డి 81వ జన్మదిన వేడుకలు



**మిర్యాలగూడ, మార్చి 16 (క్విక్ టుడే న్యూస్):**
మిర్యాలగూడ మండలం చిల్లాపురం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సజ్జల నరసింహారెడ్డి 81వ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. కుటుంబీకులు కేక్ కట్ చేసి శాలువా కప్పి పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. వివిధ జిల్లాలలో ఉండే కుమారులు, కోడళ్లు, మనమళు, మనుమరాళ్లతో కలిసి పుట్టినరోజు జరుపుకోవడం పై నరసింహారెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. పలువురు కాంగ్రెస్ ముఖ్య నాయకులు ఆయనకు చరవాణి ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సజ్జల రామ్ రెడ్డి సరిత, వెంకట్ రెడ్డి పుష్ప, మట్టారెడ్డి అన్నపూర్ణ, కోటమ్మ, సీతమ్మ, నారాయణమ్మ, ధనమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

**మొయినాబాద్, మార్చి 16 (క్విక్ టుడే న్యూస్):**
శాననసభ సమావేశాల నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం ఉమ్మడి రంగారెడ్డి జిల్లావ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. ప్రజా సమస్యలపై గళమెత్తి, ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపితే సస్పెండ్ చేస్తారా..? అని మండిపడ్డారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి అక్రమ సస్పెన్షన్‌ను ఖండిస్తూ షాద్‌నగర్‌లో బీఆర్ఎస్ శ్రేణులు కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. మొయినాబాద్ మున్సిపాలిటీ కేంద్రంలోని హైదరాబాద్–బీజాపూర్ జాతీయ రహదారిపై బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దారెడ్డి వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజ లు ఆందోళన చేపట్టారు. రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇదేమి రాజ్యం.. ఇదేమి రాజ్యం.. దొంగల రాజ్యం.. దోపిడీ రాజ్యం అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.



## ఆర్థిక సహాయం అందజేసిన పాములపాడు గ్రామస్తులు

**మాడుగులపల్లి, మార్చి 16 (క్విక్ టుడే న్యూస్):**
పాములపాడ్ గ్రామంలో దాసరి త్రివేణి, చందన, విగ్నేష్ లు చిన్నతనంలోనే తల్లిని కోల్పోయారు. కొద్ది రోజుల క్రితం వారి తండ్రీ దాసరి నాగరాజు కుడా మరణించడంతో పిల్లలు ఆనాధలు కావడంతో పాములపాడు గ్రామం ప్రజలు మంచి మనస్సుతో స్పందించి 1,51,000 రూపాయలు పిల్లల పేరు మీద పోస్ట్ ఆఫీస్ లో డిపాసిట్ చేయడం జరిగింది. పిల్లలు గ్రామ ప్రజలకు, మాజీ సర్పంచ్ యాతం లక్ష్మి నరేందర్ కు కృతజ్ఞతలు తెలియ జేసారు.

## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారికి భక్తులు ప్రత్యేక పూజలు

**శివ్వంపేట మార్చి 16 (క్విక్ టు డే న్యూస్):**
మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలోని సికింద్లాపూర్ గ్రామ శివారులో కొలువైన లక్ష్మి నరసింహస్వామి దేవాలయానికి మెదక్ జిల్లాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి దేవాలయంలో స్వామి వారిని దర్శించుకొని లక్ష్మి నరసింహస్వామి క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొండపై ఉన్న దేవా లయానికి భక్తులు కాళినడకన చేరుకొని స్వామివారిని ఒడిబియ్యం, పట్టు వస్త్రాలు, తలనీలాలు సమర్పించారు. కింద దేవాలయంలో స్వామివారిని అభిషేకం, అర్చనలతో పాటు లక్ష్మినరసింహ్మస్వామి వారి కల్యాణం, వ్రత మండపంలో సమూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించి,ఆలయం పక్కన ఉన్న గుండంలో భక్తులు పుణ్య స్నానాలు ఆచరించారు.క్యూలైన్ల వద్ద భక్తులను ఎట్లాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తునం అని ఆలయాల ప్రధాన అర్చకుడు. దనుంజయ శర్మ ఈవో శశిధర్ తెలిపారు.

RNI NO : TELTEL/2023/86487

క్విక్ టుడే

QUICK TODAY

సోమవారం 17 మార్చి 2025

quicktodaynews.com



## సీఎం రేవంత్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మల్కాజ్‌గిరి, మార్చి 16 (క్విక్ టుడే న్యూస్):**
తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం మల్కాజ్‌గిరి చౌరస్తాలో జేఏసీ వెంకన్న, రామచర్ల నర్సింగ్ ఆధ్వర్యంలో తొలి సీఎం కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు బీఆర్ఎస్ నాయకులు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. తొలి సీఎం కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో పాటు కేసీఆర్ చావును కోరుకుంటున్నట్టు సీఎం వ్యాఖ్యనించడం దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమన్నారు. తెలంగాణ రాష్ట్ర అస్తిత్వాన్ని దెబ్బతీసే విధంగా సీఎం వ్యవహరిస్తున్నారని, తెలంగాణ సమాజాన్ని అవమానపరుస్తున్నారని అన్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడిన కేసీఆర్‌ను వ్యక్తిగత దూషణలతో రాజకీయం చేయడం తగదన్నారు. నిరసన వ్యక్తం చేస్తుంటే పోలీసులు రావడం ఏంటని ప్రశ్నించారు. ప్రజలకు ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నేరవేర్చడంలో విఫలమైయిందని, రానున్న రోజుల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధిచెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ జేఏసీ అధ్యక్షుడు వెంకన్న, కార్పొరేటర్ సునీతరాము యాదవ్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, అంజయ్య, పరశురాంరెడ్డి, మురుగేష్, రాముయాదవ్, ఉస్మాన్, భాగ్యనందరావు, చిన్నయాదవ్, నర్సింగ్‌రావు, అనిల్, శ్రీనివాస్ రెడ్డి, సిద్దిరాములు, శోభ, రాధిక, ఉపేందర్, బాబురావు, శివగౌడ్, సాయిగౌడ్, మల్లేష్‌యాదవ్, శంకర్, సుమన్, నవాబ్, మారుతీ, సంతోష్‌గుప్త, మురళీనాయుడు, సంతోష్‌నాయుడు, రాజు, రమ, శ్రీలత, హంస, వేణి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ పూర్తయ్యాకే.. ఉద్యోగ నియామకాలు చేపట్టాలి




**దుండిగల్, మార్చి 16 (క్విక్ టుడే న్యూస్):**
సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం ఎస్సీ వర్గీకరణకు చట్టం తీసుకువస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నియామకాలను ఎస్సీ వర్గీకరణ ప్రకారమే చేపట్టాలని మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ ఉపాధ్యక్షులు తోకల చిరంజీవి మాదిగ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఆయన పలువురు మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ విద్యార్థులతో కలిసి బాచుపల్లి లోని తెలుగు యూనివర్సిటీ ప్రాంగణంలో ఉద్యోగ నియామకాల ప్రకటనకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ లేకుండా ఉద్యోగాలు భర్తీ చేస్తే ఎస్సీ ఉద్యోగాలన్ని మాలలకే చెందుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్సీలలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు ఎస్సీ వర్గీకరణ లేకపోవడం వల్ల గత 70 ఏళ్లుగా ఉద్యోగ నియామకాల్లో తీవ్ర అన్యాయం జరిగిందని పేర్కొన్నారు. ఈ అన్యాయాన్ని గుర్తించే సుప్రీం కోర్టు అత్యున్నత రాజ్యాంగ ధర్మాసనం ఎస్సీ వర్గీకరణ బలపరుస్తూ చారిత్రక తీర్పును ఇచ్చిందని తెలిపారు. సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన తర్వాత కూడా రాష్ట్ర ప్రభుత్వం మాదిగలకు అన్యాయం చేయాలని ప్రయత్నించడం దారుణమని అన్నారు. మార్చి 17న ఎస్సీ వర్గీకరణ చట్టం అసెంబ్లీలో పెడతామని ప్రకటించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం అప్పటి వరకు ఉద్యోగ పరీక్షల ఫలితాలు నిలిపివేస్తే ఏమి నష్టం జరుగుతుందో అని ప్రశ్నించారు. ఎస్సీ వర్గీకరణ జరిగేంత వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. వెంటనే ఎస్సీ వర్గీకరణ చట్టం అసెంబ్లీలో ఆమోదించడంతో పాటు త్వరగా అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి భైరపోగు శివకుమార్ మాదిగ, ముదిగొండ నవీన్, ప్రశాంత్, దుద్దెల హరిప్రసాద్, అశోక్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

### మహేశ్వరం నియోజకవర్గంలో

## తాగునీటి కోసం తండ్లాట

**బడంగ్‌పేట్, మార్చి 16 (క్విక్ టుడే న్యూస్):**



మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని చాలా ప్రాంతాలలో నీటి కటకట మొదలయ్యింది. గతంలో మిషన్ భగీరథ ద్వారా గ్రామాలలో, కాలనీలలో నీటి సరఫరా సజావుగా జరిగేది. ఎక్కడ కూడా ప్రజలు బిందెలతో, డ్రమ్ములతో నీళ్ల కోసం పడిగాపులు కాసేవారు కాదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు నీటి కష్టాలు మొదలయ్యాయి. మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని కుర్మల్‌గూడ, మల్లాపూర్, నాదర్‌గూల్, గుర్రంగూడా పరిధిలోని పలు కాలనీలలో, జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని షాహిన్ నగర్, వాదే ముస్తఫా, పహాడీ షరీఫ్, మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నంది హిల్స్, రాఘవేంద్ర కాలనీ, కమలానగర్ ఇతర ప్రాంతాలలో నీటి సమస్య ఉంది. ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. అధికారులు సరఫరా చేసే నీళ్ళు క్షేత్రస్థాయి వరకు వెళ్లడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. పేదలు నివాసముండే కాలనీలలో నీటి సమస్య తీవ్రంగా ఉంది. కుర్మల్ గూడలో నీటి సమస్యతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఆటోలలో డ్రమ్మును పెట్టి నీళ్లు దొరికే ప్రాంతాలకు తరలివెళ్తున్నారు. బోర్లు ఉన్న వాళ్లను బతిమాలుకొని డ్రమ్ములలో నీటిని పట్టుకొని పోతున్నారు. 15 రోజులకోసారి వచ్చే మంచినీళ్ల కోసం మహిళలు నీటి యుద్ధాలే చేస్తున్నారు. గత 15 సంవత్సరాల నీటి సమస్య మరోసారి పునరావృత్తం అయినట్లు కనిపిస్తుంది.

# ఎన్నికలప్పుడు ఓడ మల్లయ్య.. గెలిచినంక బోడ మల్లయ్య

## సీఎం రేవంత్ రెడ్డి తీరు దారుణం

### తపస్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనాకర్ రెడ్డి



**సిద్దిపేట, మార్చి 16 (క్విక్ టుడే న్యూస్):**
ఎన్నికల ముందు ఉపాధ్యాయ ఉద్యోగుల సమస్యలు అన్ని తీర్చుతామని, ఉపాధ్యాయులకు త్రిశంకు స్వర్గాన్ని చూపించిన సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల తర్వాత రాష్ట్ర ఆర్థిక పరిస్థితి వంకతో మొండిచేయి చూపడం దారుణమని దీని పట్ల తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తీవ్ర నిరసన తెలియజేస్తుందని రాష్ట్ర కార్యదర్శి శ్రీనాకర్ రెడ్డి అన్నారు. స్థానిక వీఏఆర్ బంక్వెట్ హాల్లో జిల్లా అధ్యక్షులు ఊడెం రఘువర్ధన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరైన రాష్ట్ర కార్యదర్శి శ్రీనాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఓడమల్లయ్య అన్న సీఎం ఎన్నికల తర్వాత మొండి చేయి చూపిస్తూ బోడ మల్లయ్య అంటున్నాడని అన్నారు. ఎన్నికల కంటే ముందు ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలను తీర్చడానికి హామీలు ఇచ్చినప్పుడు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి ఆలోచించలేదా అని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చమని కోరితే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంటూ దాటవేత ధోరణి అనుసరించడం దారుణంగా ఉందని అన్నారు. ఆచరణ సాధ్యం కానీ ఉచితాలను ఇస్తూ ఉద్యోగులకు మాత్రమే ఆర్థిక పరిస్థితి అని చెప్పడం దారుణంగా ఉందని అన్నారు.
రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వంగ నర్సిరెడ్డి మాట్లాడుతూ ఈరోజు అసెంబ్లీలో రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడిన తీరు సరికాదని అన్నారు. ఒకటో తారీఖున జీతం ఈయడమే గొప్ప అని, మిగతా వాటి గురించి అడుగుతే అది కూడా ఇవ్వమనే విధంగా చెప్పడం దారుణంగా ఉందని అన్నారు. పెండింగ్ బిల్లులన్నింటిని చెల్లిస్తామని, ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయుల పట్ల సానుకూలంగా ఉంటుందని, మెరుగైన టువంటి పి.ఆర్.సిని అందిస్తామని, ఉపాధ్యాయుల సమస్యలన్నీ సానుకూలంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి ఇప్పటివరకు వాటి గురించి పట్టించుకోకపోవడం దారుణంగా ఉందని అన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చమని కోరితే, జీతాలు ఇవ్వడమే గొప్ప అని శాసనసభ సాక్షిగా హామీలను తుంగలో తొక్కాడని అన్నారు. జిల్లా అధ్యక్షులు రఘు వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన గత ప్రభుత్వ తోవలోనే ప్రస్తుత ప్రభుత్వం వెళుతుందని అన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తూ వారికి తీవ్ర ఆర్థిక నష్టాన్ని కలుగజేస్తున్న ప్రభుత్వానికి ఉపాధ్యాయ లోకం సరైన గుణపాఠం నేర్పిస్తుందని అన్నారు. వారి సమస్యలను నెరవేరుస్తుందని ఎన్నో ఆశలతో ఎన్నుకున్న కొత్త ప్రభుత్వం వారికి మొండిచేయి చూపెట్టిందని అన్నారు. ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసన తెలియజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వైవి శశి, జిల్లా బాధ్యులు లింగమూర్తి, శ్రీనివాస్ రెడ్డి మండల అధ్యక్షులు దేవదాస్, జైపాల్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనం

### దిగ్విజయంగా"పద్మశాలి సంక్షేమ సంఘం తృతీయ వార్షికోత్సవ వేడుకలు




**బోడుప్పల్, మార్చి 16 (క్విక్ టుడే న్యూస్):**
బోడుప్పల్ పద్మశాలి సంఘం, పద్మశాలి సంక్షేమ సంఘం బోడుప్పల్ ఆధ్వర్యంలో పద్మశాలి సంక్షేమ సంఘం తృతీయ వార్షికోత్సవ వేడుకలలో భాగంగా "ఆత్మీయ సమ్మేళనం"కార్యక్రమాన్ని రాఘవ "రాఘవ"బంకెట్ హాల్లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా మానస చెన్నప్ప, సిలువేరు కాశీనాథ్ లు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పద్మశాలి సంఘం అభివృద్ధికి,పద్మశాలీల ఆర్థిక అభివృద్ధికి కృషి చేసిన వారిని ఘనంగా సన్మానించి జ్ఞాపికలతో సత్కరించారు.ఈ సందర్భంగా పద్మశాలి సంఘం నేతలు మాట్లాడుతూ పద్మశాలీలలో ఐక్యతను పెంపొందించేందుకు, సంఘాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపేందుకు"ఆత్మీయ సమ్మేళనం" తోడ్పడుతుందని, సమాజంలో పద్మశాలీలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే ఐక్యత చాలా అవసరమని,పద్మశాలీలంతా ఐక్యంగా ఉంటూ మరింత అభివృద్ధి చెందాలని కోరారు.భవిష్యత్తులో కూడా బోడుప్పల్ పద్మశాలి సంక్షేమ సంఘం, బోడుప్పల్ పద్మశాలి సంఘం ఇలాంటి మరిన్ని మంచి కార్యక్రమాలు నిర్వహించాలని పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో బోడుప్పల్ పద్మశాలి సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు సాయిని అమృతం,అధ్యక్షుడు వెంకటేశం, ఉపాధ్యక్షులు సత్యనారాయణ, శ్రీనివాస్,కార్యదర్శి మధు మోహన్, పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్షులు డోర్నాల విజయ్ కుమార్,కార్యదర్శి నర్సింగ రావు, సమ్మయ్య, ఉపేందర్, ఆంజనేయులు,యువజన అధ్యక్షుడు నవీన్,మధు,సలహాదారులు డా లక్ష్మీ వీరమల్లు,విజయ్,సుధాకర్,విష్ణు, రవి,ఓంకార్, పద్మశాలి సంఘం సభ్యులు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### బోడుప్పల్ గాయత్రి నగర్‌లో

# ఉచిత వైద్య శిబిరం

### ముఖ్య అతిథులుగా పాల్గొన్న తోటకూర వజ్రేష్ యాదవ్, పి హరినాథ్ రెడ్డి

### 300 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు,మందుల పంపిణీ





**బోడుప్పల్, మార్చి 16 (క్విక్ టుడే న్యూస్):**
కమల హాస్పిటల్ ఆధ్వర్యంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గాయత్రి నగర్ ఫేస్ -1 లో కాలనీ అసోసియేషన్ సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ ఉపాధ్యక్షుడు,మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్,బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,7వ డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ హరినాథ్ రెడ్డి మాజీ కార్పొరేటర్ లత రామచంద్రారెడ్డి,సత్యం రెడ్డి తదితరులు పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో ప్రముఖ జనరల్ కేర్,క్రిటికల్ కేర్ వైద్యులు,అపెక్స్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్ పర్యవేక్షణలో అనుభవజ్ఞులైన జనరల్ ఫిజీషియన్,గైనకాలజిస్ట్ పల్మనాలజీ, ఆర్థోపెడిక్,ఫిజియోథెరపీ, పరీక్షలు,బీపీ,షుగర్,కంటి వైద్య పరీక్షలు ఉచితంగా చేసి అవసరమైన మందులు అందించారు.ఈ సందర్భంగా డాక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ నేడు ప్రజలు కాలంతో పరిగెడుతూ సరైన పౌష్టికాహారం తీసుకోకుండా ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని,ముఖ్యంగా మహిళలు అనేక వ్యాధులతో సతమతమవుతున్నారని,వ్యాధిని ప్రారంభ దశలో గుర్తించినప్పుడే త్వరగా నయం అవుతుందని, తమవంతు సామాజిక బాధ్యతగా కమల హాస్పిటల్ ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తుందని, ఈ శిబిరంలో సుమారు 300 మంది పాల్గొన్నారు భవిష్యత్తులో కూడా కమల హాస్పిటల్ మరిన్ని వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కమల హాస్పిటల్ జనరల్ మేనేజర్ జోగు నవీన్ కుమార్,మానేజర్ తుంగ ఉపేందర్, గాయత్రి నగర్ కాలనీ ప్రెసిడెంట్ లింగరాజు,జనరల్ సెక్రటరీ మధు యాదవ్,వైస్ ప్రెసిడెంట్ జవహర్ సింగ్, పద్మావతి, జహంగీర్, సత్యనారాయణ, శ్రీనివాసరెడ్డి, సందీప్, భాస్కరరావు, కాలనీ పెద్దలు పాల్గొన్నారు.